క్లుప్తంగా

రథం కోసం విరాళం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నూతన రథం కోసం గ్రామానికి చెందిన బద్దం రాజశేఖర్‌రెడ్డి రూ.10 వేలు, తీగల హరీష్ రూ.10 వేలు విరాళం అందజేశారు. స్వర్గీయ వేముల సురేందర్‌రెడ్డి జ్ఞాపకార్థం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బద్దం రాజేష్‌కు విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం స్వామి, నాయకులు సుంకరి మురళి, పెంట కిషన్, జైపాల్, రాజేందర్ పాల్గొన్నారు.

మిలటరీ సార్‌కు నివాళి



మువ్వా సుబ్బారావు

బోధన్: బోధన్ ప్రాంత ప్రజలకు మిలటరీ సార్, షిర్డి సాయిబాబా భక్తుడిగా సుపరిచితులైన పట్టణ కేంద్రానికి చెందిన మాజీ సైనికుడు మువ్వా వెంకట సుబ్బారావు(91) సోమవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. గతంలో పాకిస్తాన్, చైనా దేశాలతో జరిగిన రెండు యుద్ధాల్లో సైనికుడిగా పోరాడారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. పలువురు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ సైనిక అధికారులు, ఉద్యోగులు శ్రీనివాస్‌రావు, నాగ్‌నాథ్, రాజేష్, నాగరాజులు జాతీయ పతాకాన్ని దేహంపై కప్పి సైనిక వందనం చేశారు.

కలెక్టర్‌కు సన్మానం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌కు చెందిన సామాజిక సేవకుడు పట్వారీ తులసీ మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డిని సన్మానించారు. కలెక్టర్‌కు సంబంధించి 40 చిత్రాలతో కూడిన ఫోటో ఆల్బమ్‌ను తయారు చేసి అందజేశాడు. పట్వారీ తులసి సేవలు నేటి యువతరానికి ఆదర్శమని, ఫోటో గ్యాలరీ రూపకల్పనపై అభినందించారు.

జ్యోతిబసుకు ఘన నివాళులు

ఖలీల్‌వాడి: మతోన్మాదానికి వ్యతిరేకంగా జీవితాంతం కృషి చేసిన వ్యక్తి జ్యోతి బసు అని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం జ్యోతి బసు 12వ వర్ధంతి సందర్భంగా సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ నిర్మాతల్లో ఒకరుగా ఉండి శ్రామిక వర్గ ఐక్యతకు ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేసిన వ్యక్తి జ్యోతి బసు అని కొనియాడారు. 35 ఏళ్ల పాటు నిరంతరాయంగా ఆయన పాలన కొనసాగించి ప్రభుత్వ మెప్పు పొందారని గుర్తు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శంకర్ గౌడ్, నేతలు గంగాధర్, గోవర్దన్, కృష్ణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు



సిరికొండ: వరి పంటలో చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. కొండూర్, పోత్నూర్ గ్రామాల్లో వరి పొలాలను ఏవో మంగళవారం పరిశీలించారు. వరి పైరులో మొగి పురుగు, ఆకుముడత తెగులు గమనించినపుడు వరి నాటిన 20 రోజులలో ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు పది కిలోలు, కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు, క్లోరాంతనిప్రోల్ 0.4 గుళికలు 4 కిలోలు ఒక ఎకరానికి వాడాలని ఏవో సూచించారు. వరిలో అగ్గితెగులు ఉన్నట్లయితే ట్రైసైక్లజోన్ 120 గ్రాములు ఒక ఎకరానికి లేదా ఐసోప్రినలైన్ 300 మి.లీ ఒక ఎకరానికి వాడాలని సూచించారు.

అరెస్ట్ చేసే వరకు ఉద్యమం

ఖలీల్‌వాడి: కోటగిరి టీచర్ మల్లికార్జున్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించడంపై ఐక్యకార్యచరణ కమిటీ సమావేశం నిర్వహించింది. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో బహుజన, వామపక్ష, దళిత, ప్రజాసంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసే వరకు ఉద్యమాలు ఉధృతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో సావెల్ గంగాధర్, సిద్ధిరాములు ఉన్నారు.

వరద కాలువ కలుషితం

- పరిసరాల్లో చెత్త చెదారం వేయడమే ప్రధాన కారణం
- అధికారులు, ప్రజాప్రతినిధుల చర్యలు శూన్యం



కాలువలో చేరిన వ్యర్థాలు



పాలెం వెళ్లే దారిలో వరద కాలువ వంతెన వద్ద పడేసిన చెత్త చెదారం

మోర్తాడ్(బాల్కొండ) : శ్రీరాంసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టులకు గుండె కాయలాంటి వరద కాలువ కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. వరద కాలువ పరిసరాల్లో చెత్తచెదారాన్ని ఇష్టారాజ్యంగా పారవేస్తుండటమే నీటి కాలుష్యానికి కారణమవుతోంది. చెత్తను సేకరించి కంపోస్టు షెడ్లలోకి తరలించడానికి పంచాయతీలు ప్రత్యేక ఏర్పాట్లు చేసినా కొందరు అవగాహన లేకపోవడంతో చెత్తను వరద కాలువ పరిసరాల్లో పారబోస్తున్నారు. శ్రీరాంసాగర్‌లోని మిగులు జలాలను ఎల్‌ఎండీకి తరలించడం, కాళేశ్వరం నీటిని శ్రీరాంసాగర్‌కు మళ్లించడానికి వరద కాలువ ఎంతో కీలకమైంది. ఇలాంటి వరద కాలువను శుభ్రంగా ఉంచాల్సి ఉండగా ఇందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. వరద కాలువ పరిసర గ్రామాల ప్రజలు, హోటళ్లు, చికెన్ సెంటర్‌ల నిర్వాహకులు చెత్తను, వ్యర్థ పదార్థాలను వరద కాలువ వద్ద వేస్తున్నారు. జీరో కిలో మీటర్ నుంచి మన జిల్లా సరిహద్దు వరకు అన్ని చోట్ల వరద కాలువకు ఇరువైపులా చెత్త చెదారం, వ్యర్థాలను వేయడం ఆ చెత్త వరద కాలువలో చేరుతుండటంతో జలాలు కలుషితమైతున్నాయి. పరిసరాలు పూర్తిగా కంపుకొడుతున్నాయి. ప్రవాహం ఉన్న సమయంలో నీరు శుద్ధిగా కనిస్తుంది. ఎప్పుడైనా ప్రవాహం నిలిచిపోతే జలాలు అపరిశుభ్రంగా మారిపోతున్నాయి.

ప్రజలు సహకరించాలి

వరద కాలువ పరిసరాల్లో చెత్త చెదారం, వ్యర్థాలను పారవేయకుండా ప్రజలు సహకరించాలి. వరద కాలువ జలాలు ఉపయోగించడానికి ప్రభుత్వం ఎంతో ఖర్చు పెడుతుంది. ప్రజలు సహకరిస్తేనే చెత్త సమస్యకు పరిష్కారం లభిస్తుంది. వరద కాలువ అందరిది అని గుర్తించాలి.

– చక్రపాణి, ఈఈ, ఎస్సారెస్పీ

పసుపు పంటకు మద్దతు ధర ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు

ఆర్మూర్‌టౌన్: పసుపు పంటకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రైతు జేఏసీ నేత యాదగౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఆర్మూర్ డివిజన్ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ(జేఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు హామీల మీద హామీలు ఇచ్చి ఆ తరువాత మోసం చేస్తున్నాయని అన్నారు. పసుపు పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, పసుపు బోర్డును వెంటనే ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపు బోర్డు సాధన కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఎంఎస్‌పీ లిస్టులో చేర్చి, కేంద్రానికి ప్రతిపాదన పంపాలన్నారు. జేఏసీ నాయకులు పిట్ట గంగారాం, దేవారం, జక్కం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందజేస్తున్న ఎస్‌హెచ్‌వో సురేష్

ఆర్మూర్‌టౌన్: క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంగా ఉంటామని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సురేష్ బాబు అన్నారు. ఆర్మూర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఏఆర్‌పీ మెమోరియల్ సీజన్–5 జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజు క్రీడలతో ఆడటం వల్ల శారీరంగా కూడా ధృడంగా ఉంటామన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి నిజామాబాద్ జట్టుకు, రెండో బహుమతి కోరుట్ల జట్టుకు అందజేశారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే బబ్లూ, ఋషి, ఏఎస్సై గఫార్ పాల్గొన్నారు.

మేరు సంఘం మండల నూతన కార్యవర్గం



కమ్మర్‌పల్లి: మండల మేరు సంఘం అధ్యక్షుడిగా కమ్మర్‌పల్లికి చెందిన వరగంటి మోహన్ ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పోల్కం కపిల్, పోల్కం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కర్నె హరీష్, కోశాధికారిగా వోదపల్లి సునీల్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమ హన్మంతరావు, కోశాధికారి కొట్టూరి చంద్రకాంత్, ఉపాధ్యక్షుడు కొట్టూర్ రాజు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ కమిటీ ఎన్నిక

ఎడపల్లి(బోధన్): మండలంలో శివాజీ విగ్రహ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందగట్ల రాంచందర్, ఉపాధ్యక్షులుగా సిరిశెట్టి సంతోష్, పురం శేఖర్, బట్టు రాజు, దుబ్బాక సందీప్, ప్రధాన కార్యదర్శిగా కట్టర్ శ్రీకాంత్, గెంటే నిశాంత్, శంకర్ చారి, కోశాధికారిగా నాయిని లక్ష్మణ్‌గౌడ్, సహాయ కోశాధికారిగా అరుణ్, మోస్రా సాయి, ముఖ్య సలహాదారులుగా న్యావనంది రాజ్‌కుమార్, ఎల్లయ్య యాదవ్, ఆకుల శ్రీనివాస్, నాయిడి పోతన్న, గుంజరి రాజు, గంగుల అనిల్, కదం ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా ప్యాట గంగాధర్, ఫైనాన్స్ రాజేష్, కమ్మరి వీరేందర్, శ్రీధర్ గౌడ్, కంచరీ శ్రీనివాస్, అంబం హన్మాండ్లలను ఎన్నుకున్నారు.

‘కంటి వెలుగు’ విజయవంతం చేయాలి



రుద్రూర్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ ముజీబ్

రుద్రూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ ముజీబ్ అన్నారు. రుద్రూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో హెల్త్ సిబ్బందితో మాట్లాడారు. గ్రామాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి నిర్దేశిత లక్ష్యం మేరకు కంటి పరీక్షలు చేయాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన వారందరికి కంటి పరీక్షలు చేయాలన్నారు. ఎంపీడీవో బాలగంగాధర్, ఎంపీవో సాయిలు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి జీపీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి కంటి శిబిరం ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. సన్నాహక సమావేశాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారి అయేషా సిద్దికీ, హెల్త్ సూపర్‌వైజర్ రవి, సావిత్రి, ఐకేపీ ఏపీఎం భాస్కర్ తదితరులున్నారు.

కంటి వెలుగు ఏరాట్లపై సమీక్ష



సమావేశంలో పాల్గొన్న ఎంపీవో శ్రీనివాస్, వైద్యాధికారి సరిత, సర్పంచ్ తోట పద్మ

మాక్లూర్: బొంకన్‌పల్లిలో ఈ నెల 19న జరిగే రెండో విడత కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ పద్మ అధ్యక్షతన జరిగి సమీక్షలో శిబిరం వద్ద ఏర్పాట్లు, కంటి సమస్యలు ఉన్నవారిని తరలించటం, ఇంకా చేపట్టాల్సిన పనులపై సర్పంచ్ పద్మకు పలు సూచనలు చేశారు. మండల వైద్యాధికారి సరిత, ఎంపీవో శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు తపస్వి విద్యార్థులు



క్రీడాకారులను తపస్వి వ్యవస్థాపకురాలు పద్మావతి, సరోజ, సుధీర్‌లు అభినందించారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల తపస్వి విద్యార్థులు జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు అండర్–14, 17 బాలబాలికల విభాగంలో ఎంపికైనట్లు తపస్వి ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ చైర్మన్ గంగాధర్ తెలిపారు. ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు తమిళనాడులో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ పోటీలకు స్పోర్ట్స్ అకాడమీ తరపున ఆకాష్, వివేక్, దేశ్రీ ప్రసాద్ విద్యార్థులు పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన

జిల్లా కోసం కొనసాగుతున్న దీక్షలు



బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు పలు ప్రజా, కుల సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు. దీక్షలు మంగళవారం నాటికి 30వ రోజుకు చేరాయి. దీక్షలో న్యాయవాదులు ఎండీ అజర్ అహ్మద్, శంకర్, విద్యార్థి జేఏసీ ప్రతినిధి శివకుమార్ కూర్చున్నారు. హైకోర్టు న్యాయవాది దినేష్ పటేల్ శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి, న్యాయవాదులు ఉన్నారు.

సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి



ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వం అందించిన సబ్సిడీ రుణాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం 2021–22 కింద మంజూరైన సబ్సిడీ రుణం చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. మొత్తం 48 మంది దరఖాస్తు చేసుకోగా.. అర్బన్ పరిధిలో మహేష్ అనే దివ్యాంగుడికి రుణం మంజూరైందన్నారు. రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్, మెప్మా అధికారిణి ఉదయ్ శ్రీలు పాల్గొన్నారు.

జనవరి 2 టీచర్లకు బ్లాక్‌డే



వర్ని: కోటగిరిలో టీచర్ మల్లికార్జున్‌పై జనవరి 2న జరిగిన దాడి ఉపాధ్యాయులందరికి బ్లాక్‌డే అని సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. మంగళవారం వర్ని తహసీల్దార్ కార్యాలయం ఎదుట దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి, జైలుకు పంపాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాడి ఒక వ్యక్తి మీద జరిగింది కాదని, రాజ్యాంగంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు సాయిబాబు, శివకుమార్, సావిత్రి, లక్ష్మి, గాయత్రి, భూమిక, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వినతి



ఎమ్మెల్యే షకీల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు

బోధన్: బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే షకీల్ స్వగృహంలో ఆయనను కలిశారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీంద్రయాదవ్ ఆధ్వర్యంలో కలిసి మున్సిపల్ వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించి వార్డుకు రూ.15 లక్షల చొప్పున 38 వార్డులకు నిధులు మంజూరు చేశారని రవీంద్ర యాదవ్ తెలిపారు. కోరిన వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సోహైల్, ఫ్లోర్ లీడర్ రాధాక్రిష్ణ, కౌన్సిలర్ దూప్‌సింగ్, పౌల్, బెంజర్ గంగారాం ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



మాక్లూర్: ఒడ్డేట్‌పల్లిలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఒడ్డెటమ్మ దేవాలయం ప్రాంగణంలో కల్యాణమండపం నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ రూ.20 లక్షలు మంజూరు చేయటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రామడోళ్ల రాజేశ్వర్, దేవాలయ కమిటీ చైర్మన్ గూండ్ల రవి, చింతల మోహన్, జనార్దన్ పాల్గొన్నారు.

బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోండి



వినతిప్రతం అందజేస్తున్న నాయకులు

ఎడపల్లి(బోధన్): ఎడపల్లి బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు అసలు రావడం లేదని, రోడ్డుపైనే ఆపుతున్నారని, బస్టాండులో ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆర్టీసీ బోధన్ డిపో జనరల్ మేనేజర్‌కు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గంగాధర్ మాట్లాడుతూ.. బోధన్, నిజామాబాద్ మధ్యలో ఎడపల్లి ఉంటుందని, అందుకనే స్కూల్ విద్యార్థులు, చుట్టు పక్కల గ్రామాలకు ఎంతగానో ఉపయోగరంగా ఉంటుందన్నారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ డివిజన్ కార్యదర్శి షేక్ నసీర్, సుదర్శన్, హన్మాండ్లు, రెంజల్ చిన్న పోశెట్టి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం అడ్డుకోవడం తగదు

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి వేంకటేశ్వర కాలనీలో చేపడుతున్న నిర్మాణ పనులను స్థానికులు అడ్డుకోవడం సైరనది కాదని బాధితుడు నర్సయ్య పేర్కొన్నారు. మున్సిపల్ అనుమతులతో తన షట్టర్ స్థలంలో నిర్మాణం చేపడుతున్నప్పటికీ స్థానికులు ఆటంకం కల్గిస్తున్నారని వాపోయారు. తాను దళితుడన్న కారణంతో కట్టడాన్ని నిలిపివేస్తున్నారని, అధికారులు స్పందించి ఆటంకం కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

అథ్లెటిక్‌లో జిల్లావాసికి బంగారు పతకం



బంగారు పతకంతో అజయ్, తదితరులు

నిజామాబాద్‌నాగారం: జాతీయ స్థాయి అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో మన జిల్లాకు చెందిన అజయ్ బంగారు పతకం సాధించారు. ఈ నెల 7 నుంచి 12వరకు చెన్నైలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో అజయ్ చాంపియన్‌గా నిలిచాడు. సెప్టెంబర్‌లో జరిగే ఆసియా గేమ్స్‌లో అర్హత సాధించడానికి సిద్ధమవుతున్నాడు. నగరంలోని ఖానాపూర్ పరిధిలోని బ్యాగనగర్ కాలనీ చెందిన అజయ్ ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. జిల్లా నుంచి అథ్లెటిక్స్‌లో బంగారు పతకం కేవలం అజయ్ సాధించడంతో అథ్లెటిక్స్ క్రీడాకారులు, వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఐఎమ్ఏ జిల్లా కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతిరావు, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ భూమారెడ్డి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ పన్నూరి శ్రీనివాస్‌రావు ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

పెన్షన్‌పై ఆదాయపు పన్ను అన్యాయం



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు

నిజామాబాద్‌నాగారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేసి రిటైర్‌అయిన వారికి ఆదాయపు పన్నులో మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సంఘ కార్యాలయంలో రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. రాబోయే బడ్జెట్ సమావేశంలో ఆ మేరకు మినహాయింపు ప్రతిపాదనను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కుటుంబం బ్రతకటానికి ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పైన ఆదాయం పన్నును విధించటం అన్యాయమన్నారు. మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయపు పన్ను పరిమితిని పది లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మధ్య తరగతి ఉద్యోగులకు ఈ బడ్జెట్లో సంతోషకరమైన వార్తలు ఉంటాయని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన నేపథ్యంలో ఈ చిరు కోరికను ఆమోదించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్, నిర్వాహక కార్యదర్శి ప్రసాదరావు పాల్గొన్నారు.

విశ్వ కర్మ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



బోధన్: విశ్వ కర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ శాఖ ముద్రించిన 2023 వార్షిక క్యాలెండర్‌ను మంగళవారం పట్టణ కేంద్రంలోని ఏసీపీ ఆఫీసులో ఏసీపీ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షుడు మురారి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్, వెంకట రమణాచారి, రాష్ట్ర సలహాదారులు అమరవాజి కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.